


## అధునాతన సౌకర్యాలతో తెల్లాపూర్ మున్సిపాలిటీ నూతన భవనం

**-రూ.10 కోట్లతో భవన నిర్మాణం**

**- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**


మాట్లాడుతున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి 3, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్నా సమున్నత లక్ష్యంతో గత ప్రభుత్వ హాయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా ప్రతి మున్సిపల్ కార్యలయం భవనాలు నిర్మిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడం జరిగిందని, అతిత్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డితో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి రాములుగౌడ్, ఆయా వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి పీఏసీఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి సేవించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : సీపీ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గంజాయి సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీపీ డా॥అనురాధ అన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణ, నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ప్రతి రోజు గమనించాలని..లేదంటే దు:ఖ సాగరంలో మునిగిపోతారని తెలిపారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలను రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాలు సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న తమ వంతు బ్యాదతగా వెంటనే 8712667100. 8712667446, 8712667447 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

## కలెక్టర్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, మార్చి 3, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరిని డిసిసి మహిళా విభాగం అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి డిసిసి ఓబీసీ సెల్ మాజీ చైర్మన్ శానంగారి చంద్రశేఖర్‌లు అదివారం కలెక్టరే ట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.


కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

## పోలియోరహిత సమాజానికి అందరూ సహకరించాలి!

**-రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**జోగిపేట, మార్చి 03, ప్రభాతవార్త:** పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారంనాడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని జోగిటపేలోని ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. మొబైల్ టీంలు, ట్రాన్సిట్ పాయింట్లు పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో పోలియో కేంద్రాలు ఏర్పాటుచేసి పోలియో చుక్కలు వేయాలని వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఎంఆర్ఎఫ్ సంస్థ తరపున సిఎస్ఆర్ ఫండ్స్ నుండి అందించిన మూడు అంబులెన్స్‌లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ జెడి సుధీర, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి గాయిత్రి, డిఐఒ శశాంక్, డిసిహెచ్ సంగారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, ఎంఆర్ఎఫ్ ప్రతినిధులు బి.వి.ఎస్.పాటిల్, షిబు, శ్యామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


జోగిపేట ఏరియా ఆసుపత్రిలో పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

## నిస్సహాయంతో చెరుకు తోటకు నిప్పంటించిన రైతు

**-ఐబి, రెవెన్యూ, పోలీసు అధికారుల నిర్లక్ష్యం**

**-మాజీ సర్పంచ్ కక్ష సాధింపుతో పోలంకు దారి ఇవ్వకుండా కట్ట ధ్వంసం**

**-న్యాయం చేయాలంటు రైతు ఆవేదన**

**కౌడిపల్లి, మార్చి 3, ప్రభాతవార్త:** ఆరుగాలం పండించిన పంటలకు దళారులతో మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చెరుకు పంటల సాగుపై రైతులకు అవగహన కల్పించాలని ఆదేశాలు జారీ చేస్తున్న తరుణంలో ఓ రైతు సంవత్సర కాలం కష్టపడి పండించిన చెరుకును పరిశ్రమలకు తరలించేందుకు దారి కల్పిందంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచ్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడగా, నిస్సహాయతో నిరుపేద రైతు తన చెరుకు తోటకు నిప్పంటించి ఆవేదన వ్యక్తం చేసిన విశాదకర సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని సదాశివపల్లి గ్రామంలో ఆదివారం నాడు ఉదయం చోటు చేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం సదాశివపల్లి గ్రామానికి చెందిన గౌండ్ల కిష్టాగౌడుకు అదే గ్రామ కనికల్ చెరువు కట్ట కింద 2.20 ఎకరాల విస్తీర్ణంలో చెరువు పంటను సాగు చేసినట్లు తెలిపారు. పండించిన చెరుకును సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాధి గ్రామంలో గల చెక్కర కార్మాగారానికి ఈ యేడు జనవరి, ఫిబ్రవరి మాసంలో కోట్టాల్సి ఉండగా, తనకు గ్రామ మాజీ సర్పంచ్ బోయిని వీరయ్యకట్ట కింద నుండి చెరువు రావాణ


చెరుకు తోటకు నిప్పంటించిన దృశ్యం

చేయవద్దంటు గొడవకు దిగినట్లు తెలిపారు. అసలే వేసవి ఎండలు తీవ్రం కావడంతో పండించిన చెరుకు తోట దిగుబడి తగ్గిపోతుందని గ్రామంలో పెద్దల సమక్షంలో శనివారం నాడు పంచాయతీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పంచాయతీలో తనపై ఉద్దేశపూర్వకంగా మాజీ సర్పంచ్ కట్టకింది నుండి చెరుకు రావాణ చేస్తే రూ. 10 వేలు డిపాజిట్ చేసి, ఈ యేడు మాత్రమే రావాణ చేయాలని, చెరుకు తొట కొట్టేసిన తర్వాత భవిష్యత్తులో కట్టకింది నుండి రోడ్డు ఇవ్వడం జరగదని, రావాణ చేసిన వెంటనే తిరిగి కట్ట పునర్ధరించాలని షరత్తులు పెట్టినట్లు ఆయన తెలిపారు. దీనికి వత్తాసుగా ప్రభుత్వ అధికారులైన ఇరిగేషన్ ఏఈ, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు సైతం మాజీ సర్పంచ్ బోయిని వీరయ్య సపోటుగా నిల్చినట్లు ఆయన ఆరోపించారు. ఆదివారం నాడు చేసేది ఏమి లేక తాను పండించిన చెరుకు తొటను తన చేతులతోనే నిప్పంటించుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనను మానసికంగా, ఆర్థికంగా నష్టపర్చిన మాజీ సర్పంచ్ బోయిని వీరయ్యను వెంటనే ఆరెస్టు చేసి తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో నిరుపేద రైతునైన నాకుటుంబీకులం ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

**ఘటన స్థలాన్ని సందర్శించి, నిరుపేద రైతుకు సంపూర్ణ మద్దతును ప్రకటించిన బిజేపి శ్రేణులు**

సదాశివపల్లి గ్రామ శివారులోని కనికల్ చెరువు కింద చెరుకు తొట దగ్ధం అయితున్న విషయం తెలుసుకొని ఘటన స్థలాన్ని సందర్శించిన బిజేపి శ్రేణులకు అసలు విషయం తెలియటంతో నిరుపేద రైతుకు బిజేపి పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించి, కాలిపోతున్న చెరుకు పంటను రక్షించడానికి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. కొద్దిగా ఆలస్యంతో వచ్చి అగ్నిమాపక శకటం మంటలను అదుపులోకి తీసుకొచ్చేలోపే చెరుకు తొట పూర్తిగా కాలిపోయింది. కాగా నిరుపేద పండించిన 2.20 ఎకురాలలో 20 గుంటల మేర చెరుకు తొట నరికి రావాణ మార్గం లేకుండా చేసినందుకు పంటకు నిప్పంటించడం జరిగినట్లు బిజేపి వర్గీయులు తెలిపారు. వాస్తవానికి కట్టకింద ఏవరో రాత్రికిరాత్రే జేసిబితో ర్యాంపును ధ్వంసం చేసినట్లు రుజువులు ఉన్నట్లు బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు రాఖేష్‌లు ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి అందుకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, బాధిత నిరుపేద రైతుకు ఆర్థిక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి


పూజలు అందుకుంటున్న వన దుర్గామాత

**పాపన్నపేట, మార్చి 3, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత సన్నిధిలో ఆదివారం పెద్ద ఎత్తున భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి ఏడుపాయల చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్య స్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు, సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏడుపాయల చైర్మన్ సతెల్లి బాలగౌడ్, ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధు సూధన్‌రెడ్డి, రవి వీర్ కుమార్, ప్రతాపరెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, తదితరులు ఏర్పాటు చేశారు. వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్ఐ నరేష్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదునామ్ చేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నుతుంది

**-ప్రాజెక్టల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుంది**

**-ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్ ,మార్చి 3 .ప్రభాతవార్త:** గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్ట్‌ల పైన ప్రసుత్త కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి విమర్శించారు. ఆదివారం నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టలను నిర్మించిందన్నారు. దీంతో లక్షలాది మంది రైతులకు సాగునీరు అందిస్తున్న తరుణంలో ఈ ప్రాజెక్టల నిర్మాణంలో జరిగిన చిన్న చిన్న లోపాలను కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా చూపిస్తు రాజకీయం చేస్తుందని ఆమె విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదునామ్ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. దీంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించె ఈ బృహత్కర పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బదునామ్ చేసె పనులు మొదలు ప్రెట్టిందని అన్నారు. కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టేందుకే బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ప్రాజెక్ట్ ల పరిశీలన కార్యక్రమాలను ప్రారంబించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు ప్రాజెక్టలలో ఏదైనా సమస్యలు తలెత్తితే వాటి చోట పుర్నిర్మాణ పనులు చేపట్టి రైతులకు సాగునీటిని అందించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్ నాయకులు సత్యంగౌడ్, పంబళ్ళ బిక్షపతి,బాల్‌రెడ్డి, తొంట వెంకటేశ్, కుమ్మరి నాగెశ్, ఆంజనేయులుగౌడ్, జ్ఞానేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

## దానంపల్లిలో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు


దానంపల్లి గ్రామంలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

**చేర్యాల, మార్చి 3, ప్రభాతవార్త** చేర్యాల మండలం దానంపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్సై దామోదర్ సిబ్బందితో కలిసి ఆదివారం పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు సతీష్, వెంకట్, కరుణాకర్‌లు ఉన్నారు.

## అదుపు తప్పి కల్వర్టును ఢీ కొట్టిన కారు

**బెజ్జంకి, మార్చి 3, ప్రభాతవార్త :** అదుపు తప్పి పక్కనే ఉన్న కల్వర్టును కారు ఢీ కొట్టిన సంఘటన అదివారం మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. హైదారాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న టిఎస్08జెఎఫ్8318 నంబరు గల కారు గాగిల్లాపూర్ శివారులోకి రాగానే ముందున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి రోడ్డుపై పల్టీ కొట్టి పక్కనే ఉన్న కల్వర్టును ఢీ కొట్టింది. కారులో ఒక మహిళా, ఇద్దరు పురుషులు ఉండగా ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి.


కల్వర్టును ఢీ కొట్టిన కారు

## మల్లన్న నామస్మరణతో మార్మోగిన ఆలయం

**-భారీగా తరలివచ్చిన భక్తజనం..కిటకిటలాడిన ఆలయం**


స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**కొమురవెల్లి, మార్చి 3, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం అదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారి జాతరలో భాగంగా 7వ వారం జిల్లాతో పాటు కరీంనగర్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అర్టీసి బస్సులు, అటోలు, ట్రాక్టర్లలో భక్తులు భారీగా తరలిరావడంతో స్వామి వారి క్షేత్రం భక్తులతో నిండిపోయింది. మల్లన్న నామ స్మరణలో అలయ పరిసరా ప్రాంతాలు మార్మోగాయి. స్వామి వారి దర్శనంతో భక్తులు పరవశించిపోయారు. శనివారం రాత్రి నుంచే భక్తులు స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానాలు చేసి క్యూలైన్లలో నిలబడి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామి వారికి అభిషేకాలు, పట్నాలు వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో బాలాజీ, అలయ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు దగ్గరుండి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అలయ ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది తదితరులు భక్తులకు తగు సేవలు అందించారు.

## ఉదయం వేయలేదు మధ్యాహ్నం నుండి మొదలు

**-చెన్నాయిపల్లి గ్రామస్తుల ఆగ్రహంతో పోలియో చుక్కల పంపిణీ**

**చిన్నశంకరంపేట, మార్చి 3, ప్రభాతవార్త:** ఉదయం ఆ గ్రామంలో పోలియో చుక్కలు వేయలేదు. గ్రామస్తులు, తల్లితండ్రుల ఆగ్రహంతో అధికారులు తిరిగి మధ్యాహ్నం పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించిన సంఘటన మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామంలో ఆదివారం నాడు చోటు చేసుకుంది. చెన్నాయిపల్లి గ్రామంలో ఉదయం పోలియో చుక్కలను వేయించడానికి పిల్లల్ని తిసుకొని తల్లితండ్రులు స్థానిక పాఠశాల వద్దకు వెళ్లారు. అక్కడ పోలియో చుక్కల కేంద్రం లేకపోవడంతో తల్లితండ్రులు పిల్లలతో ఒక కిలోమిటర్ దూరంలో ఉన్న వెంకట్‌రావుపల్లి గ్రామానికి వెళ్లి పోలియో చుక్కలను వేయించారు. గ్రామంలో ప్రతి సంవత్సరం పోలియో కేంద్రం ఉందని, ఇప్పుడు లేక పోవడంతో షాక్‌కు గురయ్యామని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై వార్త మండల వైద్యాదికారి సాయి సింధును వివరణ కొరగా ఆమె మట్లాడుతూ పై అధికారుల సూచనల మేరకే కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని, గ్రామస్తుల కోరిక మేరకు జిల్లా అధికారుల దృష్టికి తిసుకెళ్లి మధ్యాహ్నం నుండి పోలియో చుక్కలను పంపిణి చేసినట్లు ఆమె తెలిపారు.


చెన్నాయిపల్లిలో ఉదయం తెరవని పోలియో కేంద్రం


మధ్యాహ్నం నుండి పోలియో కేంద్రంలో పిల్లలకు మందను వేస్తున్న వైద్య సిబ్బంది


న్యాల్‌కల్ మండల కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డిప్యూటీ తహసిల్దార్


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి


పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిపి లకావత్ మానససుభాష్


పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ శిరీష


జంగరాయిలో పోలియో చుక్కలను వేస్తున్న ఎంపీపీ భ్యాలక్ష్మీరెడ్డి


పోలియో చుక్కలను వేస్తున్న గ్రామ ప్రత్యేక అధికారి మధు మోహన్


జగదేవ్‌పూర్‌లో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న ఎంపిపి బాలేషంగౌడ్


పోలియో చుక్కలు వేస్తున్న వైస్ ఎంపిపి దేవి రవీందర్


నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమంలోపిల్లలకు పోలియో చుక్కల మందును వేస్తున్న మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ తదితరులు


పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**అమీన్‌పూర్ మండలంలో...**

**అమీన్‌పూర్, మార్చి3 ప్రభాతవార్త:** అప్పుడే పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సూచించారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మ న్ నరసింహాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, కవిత శ్రీనివాస్‌రెడ్డి, కొల్లూరి గోపాల్, నవనీత జగదీష్, బిజిలి రాజు, మాధవరెడ్డి, రాజేశ్వరి, మంజుల ప్రమోద్‌రెడ్డి, యూసఫ్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, నల్ల మాధవరెడ్డి, శేఖర్, కలప్ప, మ కాం మల్లేష్, తులసిరెడ్డి, లింగంగౌడ్, చౌటకూరి మైపాల్‌రెడ్డి, ఆంజనేయులు, చౌటకూర సురేందర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలో**

పుట్టిన పసి పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ తెలిపారు. శ్రీ లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలో గల శ్రీ పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఎన్ఎన్‌జీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల, అంబేద్కర్ భవన్‌లో**

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగుట్ట ప్రభుత్వ పాఠశాల, అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు స్థానిక కౌన్సిలర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**హుస్నాబాద్ మండలంలో....**

**హుస్నాబాద్, మార్చి3, ప్రభాతవార్త :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకుందామని ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు. ఆదివారం మండలంలోని మీర్జాపూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంతో పాటు బల్లునాయక్‌తండాలో నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు అంగ వైకల్యం నుండి కాపాడడంతో పాటు వ్యాది నిరోదక శక్తి పెంచేందుకు ఈ పోలియో ఉపయోగపడుతుందన్నారు. 0నుండి 5సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లితండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ మెడికల్ ఆఫీసర్ టి నిఖిత, స్పెషల్ ఆఫీసర్ కవిత, తాజా మాజీ సర్పంచ్ తరాల లత మహేందర్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో**

0నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాదిని తరిమికొట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను మెడికల్ ఆఫీసర్ నిఖిత, డిప్యూటి డిఎంహెచ్‌వో ప్రభాకర్‌తో కలసి ప్రారంభించారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవిరవిందర్, వాల సుప్రజ నవీన్‌రావు, దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, బొజ్జ హరీష్, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, హెచ్ఈవో సాంబయ్య, హెల్త్ సూపర్‌వైజర్ కనుకయ్యతో పాటు ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలంలో..**

**వెల్దుర్తి, మార్చి3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రధాన కూడళ్ల వద్ద 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల మందును వేశారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైద్యులు సూచించారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, మార్చి 3, ప్రభాతవార్త:** పోలియో నివారణకు రెండు చుక్కలను చిన్నారులకు కచ్చితంగా వేయించాలని ఎంపీపీ భ్యాలక్ష్మీరెడ్డి అన్నారు. పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు చిన్నశంకరంపేట మండల వ్యాప్తంగా 23 పోలియో కేంద్రాలు, ఒక మొబైల్ కేంద్రాన్ని అందుబాటులో ఉంచినట్లు వైద్యాధికారి సాయి సింధూ తెలిపారు. జంగరాయిలో ఎంపీపీ భాగ్య లక్ష్మీరెడ్డి, శాలిపేటలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, గవ్వలపల్లిలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గంగా నరేందర్‌లు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.

**హవేలిఘనపూర్ మండలంలో....**

**హవేలిఘనపూర్, మార్చి 3, ప్రభాతవార్త:** పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని గ్రామ ప్రత్యేక అధికారి మధు మోహన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కూచంపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. నిండు జివితానికి రెండు చుక్కలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కల కేంద్రానికి తిసుకోచ్చి వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజూల, ఆశ వర్కర్లు దివేన, పద్మ, సంధ్య, అంగన్వాడి కార్యకర్తలు కాంత, రుక్మిణి మాజీ ఉప సర్పంచి బయన్న తదితరులు పాల్గోన్నారు.

**జగదేవ్‌పూర్/వర్గల్ మండలంలో...**

**జగదేవ్‌పూర్/వర్గల్, మార్చి 3 (ప్రభాతవార్త):** చిన్నారులకు పోలియో రాకుండా రెండు చుక్కల పోలియో మందు వేసి పిల్లల నిండు జీవితాన్ని కాపాడుదామని జగదేవ్‌పూర్ ఎంపిపి బాలేషంగౌడ్ అన్నారు. ఆదివారం జాతీయ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 ఏళ్ళ చిన్నారుల వరకు చుక్కల మందు వేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. అలాగే సోమవారం, మంగళవారం ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ పిహెచ్‌సి వైద్యాధికారి సత్యప్రకాష్, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది జితేందర్‌రెడ్డి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**వర్గల్‌లో...**

దేశ వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం జరిగిందని వర్గల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ హరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు చుక్కల మందు వేశారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో..**

**కొండపాక, మార్చి 3, ప్రభాతవార్త :** చిన్న పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో మేలు చేస్తాయని వైస్ ఎంపిపి, ఎంపిటీసి ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. ఆదివారం ఉమ్మడి కొండపాక మండలంలోని లకుడారం, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో పోలియో చుక్కలను కార్యక్రమాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. అంగవైకల్యంలేని బాల్యం చిన్నారుల హక్కు అన్నారు. 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని అయన తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు మల్లమారి రవీందర్, అమ్ముల రమేష్, ఎఎన్ఎంలు శ్యామల, మరియా, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్ ,మార్చి 3 .ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని అన్నివార్డులతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ఈ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈమేరకు నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కల మందును వేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్, జగన్నాథరావు కాలనీ లో, 2, మరియు 3 వార్డులలో కమ్యూనిటి హాలు వద్ద, 8 వ వార్డులో, 4 వ వార్డులలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కల మందును వేయడం జరిగింది.న ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఇస్రత్ సిద్ధికా, పంబళ్ళ రాంచందర్, మున్సిఫల్ మేనేజర్ మధుసూధన్, శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్లమురళీ, వార్డు అదికారులు రాములు, రణదీప్ ,రాజు, ఆంజనేయులు తో పాటు మున్సిఫల్ సిబ్బంది పాల్గొన్నారు.

**2 వ వార్డులో......**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్ ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో, జగనాథ రావు కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పల్లలకు పోలియో చుక్కల మందును వేశారు. ఈసందర్బంగా కౌన్సిలర్ లతరమేశ్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలకు అంగవైకల్యం రాకుండా వారి తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కల మందును వేయించాలని సూచించారు.

**12 వ వార్డులో .......**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ కుమ్మరి లక్ష్మినాగేశ్ ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని 12 వ వార్డులో గల సబ్ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కల మందును వేశారు. ఈకార్యక్రంలో కౌన్సిలర్ కుమ్మరి లక్ష్మినాగేశ్ తో పాటు ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ స్వప్న, ఎంపి హెచ్‌ఏ నిర్మల, అంగన్‌వాడి టీచర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంనగర్ కాలనీలో .....**

నర్సాపూర్ పటక్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.ఆంజనేయులుగౌడ్ ఈ కాలనీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కల మందును వేశారు. అదేవిదంగా నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈకార్యక్రమంలోఏఎన్ఎం నిర్మల, ఆశావర్కన్, జ్యోతి, అంగన్‌వాడి టీచర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్/బెజ్జంకి మండలంలో..**

**నంగునూర్/బెజ్జంకి, మార్చి 3, ప్రభాతవార్త :** 5యేండ్లలోపు చిన్నారులకు విధిగా పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలని ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, వైద్యాధికారి వినోద్ బాబ్జిలు అన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా వైద్యారోగ్యశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు పోలియో బారిన పడకుండా విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గుబిరె శారద, ఎఎన్ఎంలు, అశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో..**

మండలంలో అదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమానికి చక్కని స్పందన లభించిందని మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో ఎంపిపి జాప అరుణాదేవి, ముండ్రాయిలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డిలు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పోలియో చుక్కలు వేశారు. గట్ల మల్యాల ప్రాథమిక అరోగ్య కేంద్ర పరిధిలో 1438 మందికిగానూ 1405 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారి అంజలిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాజగోపాల్‌పేట ప్రాథమిక అరోగ్య కేంద్రం పరిధిలో 1418 మంది పిల్లలకు గానూ 1364 మంది 5 యేండ్లలోపు చిన్నా రులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ ప్రవీణ్‌నాయక్ తెలిపారు. పోలి యో చుక్కలు వేయించిన పిల్లల కోసం సోమ, మంగళవారం సైతం వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శ్రీనివాస్, స్వామి, జయమ్మ, పద్మాబాయ్, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## 10న గౌడ సంఘం ఆధ్వర్యంలో మంత్రి పొన్నంకు ఆత్మీయ సన్మానం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మార్చి 3, ప్రభాతవార్త :**

ఈనెల 10న కరీంనగర్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసినట్లు గౌడ సంఘం మండల అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు గౌడ సంఘం అధ్వర్యంలో ముద్రించిన సన్మాన కరపత్రాన్ని అదివారం అవిష్ కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం ప్రతినిధులు కొమిరే మల్లేశంగౌడ్, వడ్లకొండ మురళిగౌడ్, రంగూన్ రాజుగౌడ్, కొమిరే బలరాంగౌడ్, గర్రెపల్లి పర్శరాములుగౌడ్, కొమిరే శ్రీనివాస్‌గౌడ్, గర్రెపల్లి బాలయ్యగౌడ్, బండిపల్లి రమేష్‌గౌడ్, కొమిరే అంజయ్యగౌడ్, బొడిగే శంకర్‌గౌడ్, బాబుగౌడ్, వేణుగౌడ్, చంద్రంగౌడ్, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీరో బిల్లులు రాని వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి

### -విద్యుత్ ఏఈ హైమద్ అలీ

**కొల్చారం, మార్చి3 ప్రభాతవార్త:**

200 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులు రానివారు నిరాశ పడవ ద్దని కొల్చారం విద్యుత్ ఏఈ హైమద్ అలీ సూచించారు. ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీరో బిల్లులు రానివా రు ఇప్పటికైనా రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లులను తీసుకెళ్లి మండల కేంద్రమైన కొల్చారంలోని ఎంపీడీవోవో కార్యా లయంలో నమోదు చేసుకోవాలన్నారు. తరువాత వారికి జీరో బిల్లులను అందజేస్తామన్నారు.

## ఫాల్ సీలింగ్ పడి యువకుడి మృతి

**ములుగు, మార్చి 3 (ప్రభాతవార్త):**

ఫాల్ సీలింగ్ ఒక యువకునిపై పడడంతో మృతిచెందిన సంఘటన ములుగు మండలం బండతిమ్మాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని సర్మస్తపూర్ గ్రామం ముశీరాబాద్ జిల్లాకు చెందిన ఎండి.మోహిదుల్ ఇస్లాం(24) అనే యువకుడు ఈనెల 2వ తేదీ శనివారం సాయంత్రం బండతిమ్మాపూర్ గ్రామ శివారులోని కోకోకోలా కంపెనీలో ఏసి ఫిటింగ్ వర్క్ నిమిత్తం వచ్చాడు. ఈ క్రమంలో ఫాల్ సీలింగ్ అతనిపై పడడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. అతన్ని కంపెనీ యాజమాన్యం వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

## ఆలయ నిర్మాణం కోసం రూ.45 వేలు విరాళం

**కోట్‌పల్లి, మార్చి 03 ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో హను మాన్ దేవాలయాన్నికి పూన నిర్మాణ సందర్భంగా ఆదివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కంకణాలపల్లితండాకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి రమేష్ రాథోడ్, అదే విధంగా అతని స్నేహితుడు చంద్రశేఖర్‌రెడ్డి ఇద్దరు కలిసి ఆలయ నిర్మాణానికి రూ.45 వేలు విరా ళంగా ఇచ్చారు. వారికి ఆలయ పూన నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యే క ధన్యవాదములు కమిటీ పెద్దలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌యాదవ్ పరామర్శ

**తలకొండపల్లి, మార్చి 3, ప్రభాతవార్త** కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ కల్వకుర్తి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుడుమలు మనోహర్‌రెడ్డిగారి మాతృమూర్తి ఇటీవల మరణిం చడం జరిగింది. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో వారి ఇంటికి వెళ్లి మనోహర్‌రెడ్డిని పరామర్శించిన సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ మరియు ఆమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు తల్లోజు రామకృష్ణ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమనగల్‌లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట ఆకులకిరణ్ వెంకటేష్ రవి మహేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు, డ్రైనేజీ నిర్మాణపనులకు శంకుస్థాపన

**తలకొండపల్లి, మార్చి 3, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం చీపునుంతలలో సిసి రోడ్డు డ్రైనేజీ మరియు ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ వెంకట్‌రెడ్డి వెంకటరాజిరెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఎస్సీ సెల్ మండల చైర్మన్ చెన్నకేశవులు మధుసూదన్‌రెడ్డి సాయిరాం ట్రస్ట్ మెంబర్ సిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ మిద్దా కృష్ణయ్య వార్డు మెంబర్ శ్రీశైలం గౌడ్ సిహెచ్ జంగయ్యస్వామి గుజ్జుల ఆశన్న పెంటయ్య గుమ్మడి గోస్కె జంగయ్య గోస్కె కృష్ణయ్య మేస్త్రీ మల్లేష్ గౌడ్ తెరాస మాజీ మండల వైస్ ఎంపిపి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డిమాజీ వార్డు మెంబర్ బాలకుమార్ గౌడ్ స్వామి డీలర్ దర్శన్‌స్వామి యవనాయకులు మహేష్ నిలకంఠ దేవేందర్ యాదవ్ నరేష్ స్వామి యాదిలాల్ నాగోజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివస్వాములు పహడిపూజ

**తలకొండపల్లి, మార్చి 3, ప్రభాతవార్త** రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామంలో శివస్వాములు పహడిపూజ గురుస్వామి బక్కి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్‌రెడ్డి మాజీ సర్పంచ్ కాడామొని శ్రీశైలం శివస్వాములు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శ ప్రాయుడు శివాజీ మహారాజ్

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం అగ్గనూర్‌లో ఏర్పాటు చేసి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. యువ తకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. చిన్ననాటి నుండి ధైర్య సాహసాలతో ముందుకు సాగాడని, ఎదురొ చ్చిన సమస్యలను సంకల్ప దీక్షతో ఎదురించి సాధించాలని సందేశమిచ్చిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు నడవాల్సి అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, యాలాల పిఏసిఎస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలి

### గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలని గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఆదివా రం తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం అగ్గనూర్ గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవి ష్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రా జాసింగ్ మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర గురించి వివరించారు. ప్రతి ఒక్కరు మన హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని తెలిపారు. మండల నాయకులు, శివాజీ యువజన సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ దుకాణం దహనం

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ఓ ఎలక్ట్రికల్ కూలర్ల దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన తాండూరు పట్టణంలోని మార్వాడి బజార్‌లో చోటుచేసుకుంది. శనివారం రాత్రి దుకాణం తాళం వేసి వెళ్లిన తరువాత అకస్మాత్తుగా షాపులో నుండి మంటలు రావడంతో వెంటనే గమనించిన స్థానికులు అగ్నిమాపక అధికా రులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దుకాణంలో ఎలక్ట్రిక్ పరికరాలు, ప్లాస్టిక్ కూలర్లు ఉండ టంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆదివారం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి కాలిపోయిన దుకాణాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని నిర్వాహకు లకు బరోసా ఇచ్చారు. వ్యాపారస్తులందరు ప్రమాద బీమా చేసుకోవా లని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

## 6న తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ దుకాణాలకు వేలం

**కౌడిపల్లి, మార్చి 3, ప్రభాతవార్త:**
జిల్లాలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద సంవత్సరం వరకు కోబ్బరికాయలు, పసుపు, కుంకుమ, ఆగరుబత్తిలు, బట్ట కవర్ల విక్రయాలకు సంబందించి దుకాణాల నిర్వహణలకు ఈ నెల 6 వ తేదీ ఆలయ ప్రాంగణంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓ మోహన్ రెడ్డి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 20వ తేదీన దుకాణాల నిర్వహణలకు సంబందించి వేలం పాటలు నిర్వహించగా కోబ్బరికాయల దుకాణాంకు వేలం పాటలో దక్కించుకోన్న వ్యక్తి ముందుకు రాక పోవడంతో తిరిగి ఈ నెల 6 వ తేదీన వేలం పాట వేయుచున్నట్లు ఈఓ తెలిపారు. వేలంలో పాల్గొనదల్చిన వారు శ్రీ నల్లపోచమ్మ ఆలయం పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సాపూర్ శాఖలో చెల్లుబాటు ఆయ్యేలా రూ. 5 లక్షల డి.డిని తీయాలని, వేలం పాటకు గంట ముందు డిపాజిట్ కింద డిడిని జమ చేయాలని ఈఓ తెలిపారు. అలాగే ఆలయం వద్ద జాతర సందర్భంలో ఆలయానికి పూల అలంకరణ, విద్యుత్తు దీపాలాంకరణ చేయటకు ఆసక్తి కల్గిన వారు తమ కోటేషన్లను ఈఓ కార్యాలయంలో సమర్పించాలని ఈఓ తెలిపారు. ఇక వేలం పాటలో పాల్గొనే వారు ఆలయ నియమ నిబంధనల మేర పాటదారుడు డి.డి., ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, చెక్‌బుక్, ప్రభుత్వ ఉద్యోగి సంతకం తప్పనిసరి చేసిన కాగితాలను సమర్పించాలని ఈఓ అన్నారు.

## కాంగ్రెస్ ఓబీసీ సెల్ కో-ఆర్డినేటర్‌గా అనిల్ యాదవ్



నియామకం పత్రాన్ని అందిస్తున్న డిసిసి ఓబీసీ సెల్ అధ్యక్షులు డా॥ సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట అర్బన్, మార్చి 3, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేస్తే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి అన్నారు. సిద్దిపేట జిల్లా ఓబీసీ కో-ఆర్డినేటర్‌గా మాడుగుల అనిల్ యాదవ్ ఎన్నికయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని మెదక్ స్థానం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సాగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రాములు,ప్రసాద్, పర్శరాములు, ఎద్దు రాజు, శంకర్‌గౌడ్, మల్లేశం, నర్సింలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

### -మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, మార్చి3 ప్రభాతవార్త:**
పటాన్‌చెరులో ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు 161వ జాతీయ రహదారి సంగారెడ్డి-నాందేడ్ రహదారిని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 370కి పైగా స్థానాలకు కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, సంగమేశ్వర్, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్యను అభ్యాసకులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి

**కొల్చారం, మార్చి3 ప్రభాతవార్త:**
సార్వత్రిక విద్యను అభ్యాసకులు సద్వినియోగం చేసుకోని రాబోయే వార్షిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి అన్నారు. ఆదివారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతులు జరుగుతున్న తీరును చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి అభ్యాసకుడు తరగతులకు తప్పక హాజరై ఉపాధ్యాయుల సూచనలను పాటించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ ఇంచార్జి ర్యావ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్ చారి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీసెస్ సొసైటీ అవార్డు అందుకున్న బాబు



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**బెజ్జంకి, మార్చి 3, ప్రభాతవార్త :**
బహుజన సాహితీ అకాడమీ అధ్వర్యంలో అదివారం హైదారాబాద్ నగరంలో జరుగుతున్న జాతీయ స్థాయి వివిధ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా వివిధ సమాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహిస్తూ స్వచ్ఛందంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టినందుకు జిల్లా స్వేరోస్ నెట్‌వర్క్ అధ్యక్షులు మండల కేంద్రానికి చెందిన ఉప్పులేటి బాబుకు బెస్ట్ సర్వీసెస్ సొసైటీ నేషనల్ అవార్డును అందుకున్నారు. అలాగే నిర్విరామంగా కార్మికుల సమస్యల పట్ల పోరాటం చేస్తున్న మండలానికి చెందిన బోనగిరి రూపేష్‌ను కారల్ మార్క్స్ నేషనల్ అవార్డుకు ఎంపికై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎంపికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు నల్లా రాధకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు బడే వెంకటేశం, బహుజన సాహితి అకాడమీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది

**కౌడిపల్లి, మార్చి3, ప్రభాతవార్త:**
తెలంగాణ రా ష్ట్రంలోని మెదక్ జిల్లాలో రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం అదివారం నాడు తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడిపోయింది. భక్తులు ఉదయం నుండి ఆలయం వద్ద భక్తులతో సందడిగా మారింది. ఆది వారం సెలవు దినం ఉన్నందున ఉదయం నుండి పలువురు ప్రభుత్వ ఉద్యోగస్థులు సైతం తమ కుటుంబ సమేతం తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్నికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డి, ప్రధాన ఆర్చకులు శివప్పలు శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించగా భక్తులు ఒడి బియ్యం పోసి, ప్రత్యేక పూజలు నిర వ్హహించి, తమ మొక్కులను తీర్చుకొవడానికి పెద్ద సంఖ్యలో హాజరైనారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను డప్పు చప్పులతో ఆలయం చుట్టు ఊరేగించి, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఓ బి. మోహన్ రెడ్డి తన సిబ్బంది సహోకారంతో గర్బ గుడి లోకి భక్తులకు దర్శినం కల్పించారు. అలాగే ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఏలాంటి ఆసౌర్యాలు కల్గకుండ ఈఓ తన సిబ్బందితో మౌళిక వసతులు కల్పించారు. భక్తులకు ఆలయం ప్రాంగణంలో త్రాగునీటి సౌకర్యాలను అక్కడక్కడ ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. ఆలయ అభివృద్ధికి గాను దాతలు స్వచ్ఛందంగా విరాళాలను సమర్పించు



తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

కొవటానికి ముందుకు రావాలని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా రానున్న రోజు ల్లో తునికి శ్రీ నల్ల పోచమ్మకు చాల పెద్ద ఎత్తున భక్తులు సందర్శించిడంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు వచ్చే అవకాశాం లేక పోలేదని ఈఓ మోహన్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయం జూనియర్ ఆసిస్టెంట్ వేంకట్ రెడ్డి, ఆలయ ప్రధాన ఆర్చకులు శివప్ప, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు

# కష్టపడి చదివింది...ప్రభుత్వ ఉద్యోగం సాధించింది




తల్లితండ్రులతో చిన్నశంకరంపేటకు చెందిన అజర్ సుల్తానా

**చిన్నశంకరంపేట,మార్చి 3,ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన మహ్మద్ గౌస్ యావర్ సుల్తానాల కూతురు అజర్ సుల్తానా ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఉద్యోగాలలో హిందీ పండిట్ టిచర్‌గా ఎంపికయింది. తాత మౌలాన చిన్నశంకరంపేట పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహించి, తండ్రి మహ్మద్ గౌస్ కూడ చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. సుల్తానా చిన్ననాటి నుండి చదువులో చాలా చురుకుగా ఉండేది. ఎడవ తరగతి వరకు స్థానికంగా ఉన్న శ్రీసాయి విద్యాలయంలో, 8 నుండి 10వ తరగతి వరకు చెగుంట దీప్తి స్కూల్‌లో, ఇంటర్ భాగ్యనగరంలోని ఓ ప్రవేటు కళాశాలలో పూర్తిచేసింది. అనంతరం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బిఎ హిందీ లిటరేచర్‌లో పట్టా పొంది, ఓ ప్రవేటు కళాశాలలో హిందీ పండిట్ ట్రైనింగ్ పూర్తి చేసుకుంది. ఇంటి వద్దనే ఉంటూ ప్రభుత్వ ఉద్యోగానికి చదువుకుంటూ మదూర్‌లోని ఉన్నత పాఠశాలలో వాలంటీర్‌గా హిందీ పాఠాలను సైతం బోధించింది. గతంలో కూడ గురుకుల ఉద్యోగం 0.4 మార్కులతో రాలేదని, ఈ సారి ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే కష్టపడి చదివి (టిజిటి) గురుకుల ఉద్యోగాలలో హిందీ పండిట్‌గా ఎంపికయింది. తాత మౌలాన, తండ్రి మహ్మద్ గౌస్ స్ఫూర్తితోనే కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందానని ఆమె వివరించింది. మూడు తరాలుగా ప్రభుత్వ ఉద్యోగాలలో తన కుటుంబం ఉండటం సంతోషకరంగా ఉందని ఆమె తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అజర్ సుల్తానాను పట్టణ వాసులు, స్నెహితులు, బంధులువు అభినందించారు.

# పోలియో చుక్కలు వేయించి..పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**సిద్దిపేట రూరల్, మార్చి 3, ప్రభాతవార్త :**
పోలియో చుక్కలు వేయించి..పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మఅన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 31వ వార్డు ప్రాథమిక అరోగ్య కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, కమిషనర్ ప్రసన్నరాణితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 5 యేండ్లలోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు అలాగే పట్టణంలోని 23,24వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు పోలియో చుక్కలు వేశారు. అయా కార్యక్రమాలలో వైస్ చైర్మన్ కనకరాజు,జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, టిమఅర్ఎస్ నాయకులు ఎల్లం, రాజు, అంగన్‌వాడీ టీచర్లు, అర్‌పిలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

### కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా అదివారం 38వ వార్డులో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. 5 యేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో కామిని ప్రభాకర్, వెంకటేష్, చందు, ఎఎన్ఎం హైమావతి, అశవర్కర్ లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మీ, రజిత, అయాలు పాల్గొన్నారు.



పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ రోజాశర్మ, ముంజులరాజనర్సు

### పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు

మూడు రోజుల పాటు నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని 5 యేండ్లలోపు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)అన్నారు. సిద్దిపేట పట్టణంలోని నెహ్రూ యువ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయజుద్దీన్, రాశద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

## -ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ,మార్చి 3 .ప్రభాతవార్త:**
పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పల్స్‌పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పిల్లలకు పోలియో చుక్కల మందు వేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల పిలల్లకు పోలియో వ్యాది రాకుండా ఉండేందుకుగాను. అంగవైకల్యం కలుగకుండా ఉండేందుకుగాను ఈ పల్స్‌పోలియో చుక్కలు ఎంతో ఉపపయోగ పడతాయన్నారు. ఈమేరకు ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేపి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్,కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్ నాయకులు సత్యంగౌడ్, పంబళ్ళ బిక్షపతి,బాల్‌రెడ్డి, తొంట వెంకటేశ్, కుమ్మరి నాగెశ్, ఆంజనేయులుగౌడ్, జ్ఞానేశ్వర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కల మందును వేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

## స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా మల్లంపల్లి టీం



విజేతలకు ట్రోఫీతో పాటు నగదు అందిస్తున్న నిర్వాహకులు

**అక్కన్నపేట,మార్చి3,ప్రభాతవార్త**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో గత 20 రోజులుగా నిర్వహించిన కొండ భూంరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 49 జట్లు పాల్గొన్నాయి.ఈ సందర్బంగా హోరా హోరిగా నిర్వహించిన మ్యాచ్ ఆదివారం రోజున ఫైనల్‌కు చేరుకోగా మల్లంపల్లి,పెద్ద తండా టీం తలబడ్డాయి. మ్యాచ్‌లో మల్లంపల్లి టీం 16 ఓవర్లలలో 115 పరుగులు చేసి విజేతగా నిలవగా, పెద్దతండా టీం 16 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసి రన్నర్స్‌గా నిలిచారు.ఈ మ్యాచ్‌లో మల్లంపల్లికి చెందిన క్రీడాకారులు నాగరాజు మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ సాధించారు.మొదటి విజేతలుగా నిలిచిన మల్లంపల్లి టీంకు టోర్నమెంట్ నిర్వాహకులు భూంరెడ్డి కుమారుడు కొండం సంపత్ రూ 30వేల నగదుతో పాటు ట్రోఫీ,రన్నర్స్‌గా నిలిచిన పెద్దతండా టీంకు రూ 15వేల నగదుతో పాటు ట్రోఫీలు అందజేశారు.ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది సిరిస్ సాధించిన క్రీడాకారునికి 5వేల నగదు,మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ పొందిన నాగరాజుకు 2వేల నగదు అందించి అభినందించారు. కొండం సంపత్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతీ ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పాటు గత రెండేళ్లుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధ్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా తన వంతుగా సహకారం అందిస్తానని టోర్నమెంట్‌లో సంపత్‌రెడ్డి తెలిపారు.

## నర్సాపూర్ లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

**నర్సాపూర్ ,మార్చి 3.ప్రభాతవార్త:**
నర్సాపూర్ లయన్స్ క్లబ్ అప్ స్నేహబందు కు అవార్డు ల పంట పండింది.లయన్స్ క్లబ్ అప్ నర్సాపూర్ స్నేహబందు నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు కంటి ఆపరేషన్‌లు నిర్వహించడం, మహిళలకు కుట్టుమిషన్‌లలో శిక్షణ నివ్వడం, ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఆదివారం హైద్రాబాద్ లో జరిగిన రీసన్ కాన్ఫరెన్స్ లో లయన్స్ క్లబ్ అఫ్ నర్సాపూర్ స్నేహబందుకు 17 అవార్డులు వచ్చినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్‌కుమార్ తెలిపారు. ఈ ఆవార్డులను రీజినల్ చైర్మన్ కె. పుల్లారెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,మణికొండ రాఘవెందర్‌రావు,లయన్స్ క్లబ్ సెక్రటరీ కొండ శ్రీకాంత్, ట్రెజరరీ జైపాల్, మాజీ అధ్యక్షులు బుచ్చేష్ యాదవ్,సభ్యులు కిష్టయ్య, నరెందర్, నర్సింగరావు, కిషోర్ గౌడ్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




.హైద్రాబాద్‌లో నర్సాపూర్ లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట పండగా ఆ అవార్డులను అందుకున్న నర్సాపూర్ లయన్స్ క్లబ్ ప్రతినిదులు తదితరులు

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నవీన్

**గజ్వేల్ టౌన్, మార్చి 3 (ప్రభాతవార్త):**
గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన నర్సింలు, రాములమ్మ దంపతుల కుమారుడు నవీన్ ఎంఎ, బీఈడీ చేశారు. తన కులవృత్తి మంగలి పని చేసుకుంటూ సెట్, నెట్, టెట్ పరీక్షల్లో అర్హత సాధించారు. తల్లిదండ్రులు, సోదరుల ప్రోత్సాహంతో గురుకుల టిజిటి తెలుగు ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యారు. యువకుడి ప్రతిభను చూసి గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మార్చి3 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వెల్దుర్తికి చెందిన వెంకటేష్ గౌడ్, మంజుల దంపతుల కూతురు ధాత్రి వివాహ శభకార్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, కోదండ కృష్ణాగౌడ్, రమేష్‌గుప్త, కర్రె వెంకటేశం, నాయకులు నర్సింలు, సంజీవగౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, రమేష్‌చందర్‌గుప్త, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సైతం ఈ వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశం, మహేష్‌రెడ్డి, రమేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్ననూర్‌లో అన్నదానం

**పాపన్నపేట,మార్చి 3,ప్రభాతవార్త:**
పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట టేక్మాల్ మండలం ఎలకుర్తి గ్రామాల ఆధ్వర్యంలో శ్రీశైలం దేవాలయానికి వేళ్లేదారిలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైలం సమీపంలోని మన్ననూర్ ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద ఆదివారం శివ స్వాములకు, ప్రజలకు అల్పాహారం, అన్నధానం కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు చేపట్టారు. మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తుల కోసం వారి ఆకలి తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పాపన్నపేట ఎంపీపీ చందనా ప్రశాంత్‌రెడ్డి, కిరణ్, మచ్చేందర్, శ్రవణ్‌రెడ్డి, ఆదర్శ్ తదితరులున్నారు.

## నేను చేసిన సేలను గుర్తించడం సంతోషంగా ఉంది

### -అవార్డు గ్రహిత శ్రీనివాస్ శర్మ



వ్యాఖ్యాన శిరోమణి అవార్డును అందుకున్న శ్రీనివాస్ శర్మ

**కొండపాక, మార్చి 3, ప్రభాతవార్త**
పదిహేను సంవత్సరాల నుండి మీడియా రంగంలో చేసిన సేవలకు గుర్తింపు లభించడం సంతోషంగా ఉందని కోటపల్లి శ్రీనివాస్ శర్మ అన్నారు. దుద్దెడలో అయన అదివారం విలేకరులతో మాట్లాడుతూ మీడియా, ధారి ్మక రంగాలకు తాను చేసిన సేవలను గుర్తించి వ్యాఖ్యాన శిరోమణి అవార్డును హెదరాబాద్‌కు చెందిన సర్ సివి రామన్ అకాడమీ నిర్వహకులు 28వ ఉగాది పురస్కారాలను పురస్కరించుకొని అయనకు స్వర్ణ కంకణం తొడిగి గోల్డ్ మోడల్‌తో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత శ్రీనివాస్ శర్మను తన గ్రామస్తులు, దుద్దెడ శంభులింగేశ్వర సేవా సమితి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్, కోశాధికారి వడ్డకొండ శ్రీనివాస్‌లు అభినందించారు.

## కొల్చారం మండలంలో చుక్కల మందుకు చక్కని స్పందన

### -వైద్యులు రమేష్ నాయక్, హర్షిత



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యులు రమేష్ నాయక్

**కొల్చారం, మార్చి3 ప్రభాతవార్త:**
కొల్చారం మండల వ్యాప్తంగా చుక్కల మందుకు చక్కని స్పందన వచ్చిందని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ నాయక్, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హర్షితలు అన్నారు. ఆదివారం కొల్చారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు చుక్కల మందుకు ప్రజల నుండి చక్కని స్పందన వచ్చిందని వైద్యులు రమేష్, హర్షితలు తెలిపారు. కొల్చారంలో వైద్యులు రమేష్, రంగంపేటలో వైద్యురాలు హర్షిత, ఎనగండ్లలో ఎంపీపీ మంజులలు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు రమేష్, హర్షితలు మాట్లాడుతూ పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని వలస కార్మికుల గూడారాల దగ్గరికి వెళ్లి వారి పిల్లలకు సైతం పోలియో చచుక్కలు వేసినట్లు తెలిపారు. పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్ మార్చి 5వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు అంగన్వాడీ సెంటర్లు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద పోలియో చుక్కల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. 2,248 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం నిర్దేశించుకోగా 2164 (96 శాతం) మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకులు విద్యతో పాటు క్రీడల్లో ముందుకు రావాలి

### -కె.వి.అర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వంశీధర్‌రావు



విజేతలకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

**నంగునూర్, మార్చి 3, ప్రభాతవార్త :**
గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపుగా ముందుకు సాగాలని కెవిఅర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. మండల పరిధిలోని అంక్షాపూర్‌లో గత పది రోజుల క్రితం కెవిఅర్ ఫౌండేషన్ అధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. గత పది రోజుల నుంచి సాగిన క్రికెట్ టోర్నమెంట్ అదివారం నాటికి ఫైనల్ దశకు చేరుకుంది. క్రికెట్ ట్రోఫి ఫైనల్ మ్యాచ్ అంక్షాపూర్ గట్లమల్యాల గ్రామాల యువకులు పోటీ పడగా గట్లమల్యాల విజయం సాధించడంతో మొదటి బహుమతి గట్లమల్యాలకు, రెండో బహుమతి అంక్షాపూర్ టీంలకు కెవిఅర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వ ంశీధర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కెవిఅర్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువకులను ప్రోత్సహించడానికే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు రాజిరెడ్డి,రాహుల్, భాస్కర్, శ్రవణ్, పప్పు రాజిరెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.